టీడీపీ నేతల ఓవర్ యాక్షన్

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరులో నాలుగున్నరేళ్ల పాటు ప్రజలకు తన మొహం కూడా చూపించని టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డికి ఎన్నికల సందర్భంగా ప్రజలపై విపరీతంగా ప్రేమాభిమానాలు కలిగాయి. సోమవారం ఉదయం కొర్రపాడు రింగ్ రోడ్డు సమీపంలోని జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ స్థలాలకు వెళ్లి టిడ్కో ఇళ్లను కూల్చేస్తున్నారని రాద్ధాంతం చేశారు. తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు.

వాస్తవం ఇదీ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అప్పెరల్ పార్కును నిర్మించేందుకు రైతుల నుంచి 75 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. అప్పట్లో ఏపీఐఐసీ ద్వారా కొన్ని అభివృద్ధి పనులు చేపట్టారు. ఆయన మరణం తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇదే స్థలాన్ని టిడ్కో ఇళ్ల నిర్మాణానికి బదిలీ చేశారు. టిడ్కో ఇళ్లను అపార్ట్‌మెంట్ పద్ధతిలో నిర్మిస్తున్నారని, చాలా కాలం పాటు ఈ ఇళ్లకు బ్యాంకు రుణాలు కంతుల ప్రకారం చెల్లించాల్సి ఉంటుందని అప్పట్లో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. తమకు ఇళ్లు వద్దని స్వయంగా అధికారులకు లబ్ధిదారులు లేఖ రాయడంతో ప్రభుత్వం వారు ఇళ్ల నిర్మాణానికి చెల్లించిన డిపాజిట్లను తిరిగి చెల్లించింది. అప్పటి నుంచి టిడ్కో ఇళ్ల నిర్మాణాలు అసంపూర్తిగానే మిగిలిపోయాయి.

జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్‌కు బదలాయింపు

నిరుపయోగంగా వృథాగా ఉన్న ఇదే స్థలాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధికారులు జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌కు కేటాయించారు. కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు 75 ఎకరాల్లో నిర్మాణాలు లేని 45 ఎకరాల స్థలాన్ని తీసుకుని ఎంఐజీ లే అవుట్‌ను నిర్మిస్తున్నారు. ఆరు నెలలుగా ఈ పనులు జరుగుతున్నాయి. ఇందులో కొంత భాగానికి సంబంధించి ఉన్న పునాదులను అధికారులు తొలగిస్తున్నారు. అయితే టీడీపీ నేతలు ఇదే అదునుగా భావించి దీని ద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇదేదో ఎన్నికల సందర్భంగా కొత్తగా జరిగినట్లు, తాము అడ్డుకుంటున్నట్లు టీడీపీ నేతలు కొత్త నాటకానికి తెరతీశారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శివరాం



వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్‌బాబును కలిసిన శివరాం

మైదుకూరు : వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మైదుకూరు మండలం పెద్దశెట్టిపల్లెకు చెందిన నేట్లపల్లె శివరాం నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్‌బాబు.. శివరాంకు నియామక ఉత్తర్వులు అందించారు.

అట్టహాసంగా నామినేషన్లు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు సోమవారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. బద్వేలులో ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నామినేషన్లు వేశారు. వారు శాసనసభ నియోజకవర్గ స్థానాలకు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



అభివృద్ధిని చూడండి.. ఆశీర్వదించండి

- ఎంపీ వైఎస్‌అవినాష్‌రెడ్డి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ నామినేషన్
- వేలాదిగా తరలివచ్చిన నాయకులు, ప్రజలు



ర్యాలీలో భారీగా పాల్గొన్న ప్రజానీకం, (ఇన్‌సెట్) అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే సుధ

బద్వేలు అర్బన్ : వైఎస్సార్‌సీపీ బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ నామినేషన్ కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగింది. తొలుత ఎమ్మెల్యే డాక్టర్ సుధ తన భర్త, దివంగత ఎమ్మెల్యే డాక్టర్ వెంకటసుబ్బయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీకి బయలుదేరి వెళ్లారు. స్థానిక సిద్దవటం రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద గల రామాలయంలో ఎంపీ వైఎస్‌అవినాష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ కె.సురేష్‌బాబు, ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, నియోజకవర్గ అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా బయలుదేరారు. మార్గంమధ్యలో సీఎస్ఐ చర్చి, ఫాతిమా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ర్యాలీలో మున్సిపాలిటీతో పాటు వివిధ మండలాల నుంచి వేలాదిగా ప్రజలు తరలిరావడంతో సిద్దవటం రోడ్డు జనసంద్రమైంది. దారి పొడవునా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే బద్వేలు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని, అలాగే నియోజకవర్గంలో వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా రూ.1900 కోట్లు ఆయా వర్గాల ప్రజలకు నేరుగా అందించడం జరిగిందని, అలాగే రూ.1400 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గానికి ఏ ప్రభుత్వం చేయలేదని అన్నారు. అంతేకాకుండా బద్వేలు నియోజకవర్గానికి ఆర్డీఓ కార్యాలయం, గోపవరం వద్ద సెంచురీ పానెల్స్ పరిశ్రమ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటయ్యాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నియోజకవర్గ రైతాంగం కోసం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.700 కోట్లు వెచ్చించి కాలువలు ఆధునీకరించి ఈ ఐదేళ్ల కాలంలో మూడుసార్లు పూర్తి సామర్థ్యంతో బ్రహ్మంసాగర్‌లో నీటిని నింపిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జగనన్నకు నియోజకవర్గ ప్రజలంతా అండగా నిలిచి ఎంపీ అభ్యర్థి అయిన తనను, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సీఎం రుణం తీర్చుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

జిల్లాలో అత్యంత వెనుకబడిన బద్వేలు నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేసేందుకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడంతో పాటు సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గ ప్రజానీకానికి వేల కోట్లు అందించిన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకునేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పేర్కొన్నారు.

ప్రజల ఆశీస్సులతో విజయం తథ్యం

ప్రజలంతా తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావాలని కోరుకుంటూ తమ పూర్తి ఆశీస్సులు అందిస్తున్నారని, ఎంపీ వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డిల సంపూర్ణ సహాయ సహకారాలతో విజయం సాధిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. తొలుత ఎమ్మెల్యే నివాసంలో వక్ఫ్‌బోర్డు చైర్మన్ మదీన దస్తగిరి ఆధ్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఈఆర్‌ఓ కార్యాలయానికి చేరుకుని నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆకులవెంకటరమణకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ కె.సురేష్‌బాబు, ఎమ్మెల్సీ జకియాఖానమ్, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ, ఆయా మండలాల అధ్యక్షులు సుందర్‌రామిరెడ్డి, యద్దారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, చిత్తారాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, సి.బాష, రామసుబ్బారెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, పోలిరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నందుకు గర్విస్తున్నా

- అభివృద్ధి, సంక్షేమం, సాయం ఈ మూడే నా విజయానికి రహస్యాలు
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ముక్తిరామలింగేశ్వరస్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి దంపతులు

ప్రొద్దుటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా మూడో మారు నామినేషన్ వేసినందుకు ఎంతో గర్విస్తున్నానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈఆర్‌ఓ కొనసర్‌బానుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నామినేషన్‌కు తన వెంట రాగా ప్రజల శ్రీరామరక్షతో విజయతీరానికి దూసుకుపోతున్నానన్నారు. ప్రజాభిమానంతో గతంలో రెండు మార్లు తాను ఎమ్మెల్యేగా గెలిచానని, అదే ఆదరాభిమానాలను మనస్ఫూర్తిగా తనపై చూపాలని కోరారు.

రూ.150 కోట్లతో తాగునీటి పథకం పూర్తి

ప్రొద్దుటూరు ప్రజల తాగునీటి సమస్యను తాను పరిష్కరించినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. రూ.150 కోట్లతో నీటి పథకాన్ని పూర్తి చేసి కృష్ణా జలాలను మైలవరం డ్యాం ద్వారా 27 కిలోమీటర్ల పైపులైన్‌లో తీసుకొచ్చామన్నారు. దీంతో శాశ్వతంగా ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారమైందని తెలిపారు. రూ.53 కోట్లతో పెన్నానదిపై బ్రిడ్జిని నిర్మిస్తున్నామన్నారు. రూ.50 కోట్లతో దేశంలోనే గొప్ప కూరగాయల మార్కెట్‌ను నిర్మిస్తున్నామని, రూ.4.50 కోట్లతో కొత్త ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. రూ.5.50 కోట్లతో నిర్మించిన మున్సిపల్ పార్కుల్లో రోజూ వేల మంది సేద తీరుతున్నారన్నారు. రూ.4 కోట్లతో మైదుకూరు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. మురుగునీరు కాలువల ఆధునీకరణ, నూతన పైపులైన్ నిర్మాణ పనులు రూ.290 కోట్లతో జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా ప్రభుత్వాస్పత్రి రోడ్డును విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, నెహ్రూ రోడ్డును విస్తరింపజేశామని తెలిపారు. రూ.65 కోట్లతో వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రూ.24 కోట్లతో ఎస్‌సీఎస్ఆర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. కొత్తగా నాలుగు పీహెచ్‌సీలను నిర్మించామని పేర్కొన్నారు.

పాల కేంద్రం తెరిపిస్తాం

మళ్లీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాల కేంద్రం తెరిపిస్తామని, కొర్రపాడు రోడ్డును విస్తరిస్తామని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్యే ఎంవీఆర్ తనయుడు మల్లెల మురళీధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఉండేల గురివిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి నామినేషన్ వేసే ముందు పట్టణంలోని ప్రముఖ ఆలయాలు, దర్గా, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం 7.10 గంటలకు రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రాచమల్లు, ఆయన సతీమణి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీకన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజించారు. ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలతో కలిసి షా హుసేన్ వలి దర్గాలో ప్రార్థనలు చేశారు. అక్కడి నుంచి శివాలయంకు వెళ్లి అగస్త్యేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం వైఎంఆర్ కాలనీలోని సీఎస్ఐ చర్చికి వెళ్లి ప్రార్థనలు చేశారు. అక్కడి నుంచి సుబ్బిరెడ్డి కొట్టాలులోని శ్రీచౌడేశ్వరి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వందల మందితో ర్యాలీగా నామినేషన్‌కు తరలి వెళ్లారు. కార్యక్రమంలో ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాజారెడ్డి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాజారాంరెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల కన్వీనర్లు ఓబుళరెడ్డి, రాజారాంరెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, కమాల్, మహ్మద్ గౌస్, జిలాన్, సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్‌మిల్లు ఖాజా, ఆర్టీసీ బాబా, పాలగిరి ఖాజా, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, ఎంపీపీ శేఖర్ యాదవ్, రాజుపాళెం మాజీ ఎంపీపీ మెట్టుపల్లె ప్రభాకర్‌రెడ్డి, రాజుపాళె మండల వైస్‌ఎంపీపీ వెలవలి నారాయణరెడ్డి, కొర్రపాడు సూర్యనారాయణరెడ్డి, టంగుటూరు విశ్వనాథ్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, గోపల్లె సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, జిల్లా ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు కొండా ధనలక్ష్మి, గుమ్మళ్ల పద్మావతి, పార్వతి, సీఎస్ఐ చర్చి పాస్టర్ జి.సాల్మన్ రాజు, సంఘ సభ్యులు వై.ప్రభుకుమార్, టీపీ జయకుమార్, మనోహర్, స్నూకర్ భాస్కర్, నాగులారపు విజయసారథి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, టౌన్ బ్యాంకు చైర్మన్ కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దేవిప్రసాద్‌రెడ్డి, స్పందన అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హోమం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆదిత్య హృదయ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ఈ హోమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి సొంత ఖర్చులతో వేదపండితుల పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా జరిపించారు. హోమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అట్లూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని మాడపూరు పంచాయతీ పరిధిలోని మాడపూరు, చినరాజుపల్లె, కుమ్మవారిపల్లె గ్రామాల్లో స్థానిక సర్పంచ్ సగిలిశ్యామలమ్మ, ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డిల ఆధ్వర్యంలో జోరుగా కొనసాగింది. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండామాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముడమాలప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరిరామకృష్ణారెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండామల్లికార్జునరెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముడమాలబాలమునిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మన్నెంమల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కె.గంగిరెడ్డి, మండల నాయకులు పొన్నవోలుబ్రహ్మానందరెడ్డి, మల్లారెడ్డి, సుబ్బరాయుడు, సిద్దవటంపెంచల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట : ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి హామీ ఇచ్చారు. స్థానిక జీఓ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగనాథీశ్వరుని కొండకు 60 లక్షలతో దారి ఏర్పాటు చేశామని అన్నారు. మీకు అన్నివేళలా అందుబాటులో ఉండి సేవ చేసేందుకు ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచి సీఎం జగన్‌ను ఎన్నుకుందాం అని అన్నారు. సీఎం జగన్ పాలనలో మీ కుటుంబానికి మేలు జరిగిందని మీరు భావిస్తే, మాకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఏ సర్వే చేసినా వైఎస్సార్‌సీపీదే విజయం అని చెబుతున్నారని అన్నారు. అనంతరం ఆర్యవైశ్యులు అందరూ కలసి ఎమ్మెల్యేకి ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, కడప రీజినల్ ఆర్టీసీ మాజీ అధ్యక్షుడు రెడ్యం వెంకసుబ్బారెడ్డి, కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ అధ్యక్షుడు డీఎల్ శ్రీనివాసులరెడ్డి, కేసీకెనాల్ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, దుంపలగట్టు నాయకుడు రెడ్యం రామకృష్ణారెడ్డి, ఖాజీపేట మాజీ సర్పంచ్ మాకం రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కొణతాలపల్లి మోహన్, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తాతా సుబ్రమణ్యం సుబ్బరాజా, సురేష్‌కుమార్, గాధంశెట్టి సుబ్రమణ్యం, మైదుకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ యలిశెట్టి రఘుతోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ఖాజీపేట పంచాయతీలో రెండవ రోజున సుంకేసుల, దళితవాడ, ఎస్టీ కాలనీల్లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, కడప రీజినల్ ఆర్టీసీ మాజీ అధ్యక్షులు రెడ్యం వెకంటసుబ్బారెడ్డి, కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ అధ్యక్షులు డీఎల్ శ్రీనివాసులరెడ్డి, కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్, దుంపలగట్టు నాయకుడు రెడ్యం రామకృష్ణారెడ్డి, ఆంజనేయకొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డితోపాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

దువ్వూరు : ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం అని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కానగూడూరు గ్రామంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, చాపాడు ఎంపీపీ తెలిదెల లక్షుమయ్య, జిల్లా వ్యవసాయల మండలి చైర్మన్ కానాల ఓబుళకొండారెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, కానగూడూరు సర్పంచ్ రాజాభాయిగారి ఇమాంబీ, ఎంపీటీసీ కామనూరు సుబ్బమ్మ, స్థానిక నేతలు కామనూరు సురేంద్ర, సానేపల్లి కిరణ్‌కుమార్‌రెడ్డి, గఫూర్, కోటలో మహబూబ్‌బాషా, కానాలా ఇమాంబాషా, మాజీ ఎంపీపీ జెర్రి నడిపి ఓబయ్య, ఇరగంరెడ్డి విజయగోపాల్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, జేసీఎస్ కన్వీనర్ ఓబుళరెడ్డి, నాయకులు చంద్రహాస్ రెడ్డి, సుబ్బారెడ్డి, కోగటం వీరారెడ్డి, గోపిరెడ్డి బాబు, ఓబుళరెడ్డి, నగరి శ్రీకాంత్, రామమునిరెడ్డి, నల్లగట్ల లక్ష్మిరెడ్డి, బొమ్మిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి పెద్ద కొండారెడ్డి, సర్పంచ్‌లు సుబ్బారెడ్డి, రసూల్ గౌస్, మాబు షరీఫ్, శ్రీనివాసులు రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



బి.మఠం: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎస్.అశోక్‌రెడ్డి



రాజుపాళెం: కరపత్రాలు పంచుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బ్రహ్మంగారిమఠం : ఐదేళ్ల పదవీ కాలంలో నిరుపేదలకు మేలు చేసిన సంక్షేమ ప్రభుత్వాన్ని రెండవ సారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే తనయుడు, బి.మఠం ఎన్నికల ఇన్‌చార్జి శెట్టిపల్లె అశోక్‌రెడ్డి (బాబ్జీ) కోరారు. సోమవారం మండల కేంద్రమైన బి.మఠంలోని జింకలనగర్, సాయిబాబానగర్, కొత్త ఓబులరాజుపల్లెలలో పార్టీ మండల అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డిలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమిరెడ్డిపల్లె పంచాయతీ వైఎస్సార్‌సీపీ నాయకులు, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజుపాళెం : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెలవలి గ్రామంలో సోమవారం సాయంత్రం మండల ఇన్‌చార్జి ఎంపీపీ వెలవలి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్‌రెడ్డితోపాటు ఆయన కుమారుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలను కోరారు. మళ్లీ జగనన్నను సీఎంగా, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైదుకూరు : వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కాపునాడు నాయకులు సోమవారం మైదుకూరు నియోజకవర్గంలో ప్రచారం చేశారు. మైదుకూరు మండలం జంగంపల్లె, కొత్తరోడ్డు, వనిపెంట, దువ్వూరు మండలం ఇడమడక గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం చేశారు. కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, గండి దేవస్థానం చైర్మన్ కావలి కృష్ణతేజ, పులివెందుల గ్రూప్ దేవస్థానం కమిటీ మెంబర్ బత్తెన శేఖర్, కాపునాడు ప్రధాన కార్యదర్శి ఆలమూరు పెద్ద వీరయ్య, కావలి హరినాథ్, మైదుకూరు మండల మాజీ వైస్ ఎంపీపీ మాచనూరు సుబ్రహ్మణ్యం, ఇడమడక దేవస్థానం చైర్మన్ శ్రీకాంత్, భూమిరెడ్డి శ్రీనివాసులు, చిన్న వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.